# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.07.08.2025.

**దాడి చేసి చంపుతానని బెదిరించిన కేసులో నిందితునికి "6 నెలల సాధారణ జైలు శిక్ష " మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.**

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని మాచవరం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ **168/2023** సెక్షన్ 324, 506 IPC కేసులో నిండితుడైన విజయవాడ మాచవరం వుడ్ పేట శిఖామణి సెంటర్ ఏరియాకు చెందిన కొండపల్లి లక్ష్మణ రావు (36 సం.) పై నేరం ఋజువైనందున ది.**07.08.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితునికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష మరియు రూ.1,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది మాచవరం పోలీసు స్టేషన్ పరిదిలోని గిరిపురం ఏరియాలో తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, 11 సంవత్సరాల క్రితం తన పెద్ద కుమార్తెను వుడ్ పేట శిఖామణి సెంటర్ ఏరియాకు చెందిన కొండపల్లి లక్ష్మణరావుకు ఇచ్చి వివాహం చేసినట్లు, వారి ఇద్దరి మధ్య మనస్పర్ధాలు రావడంతో ఒక సంవత్సరం క్రితం తల్లి అయిన ఫిర్యాది వద్దకు వచ్చి ఉంటున్నట్లు, ఈ క్రమంలో ఆమె పిల్లలు కొట్టు వద్దకు వెళ్లారని ఎందుకు వచ్చారు ఇంకోసారి వస్తే చంపుతా అని లక్ష్మణ రావు బెదిరించినట్లు, అనంతరం పిల్లల వెనకాల ఇంటికి వెళ్ళి ఫిర్యాది కుమార్తెను కొట్టినట్లు, ఎందుకు కొడుతున్నావ్ అని వెళ్ళిన ఫిర్యాదిని పక్కన ఉన్న సిమెంట్ రేకుతో కొట్టగా రక్తగాయం అయినట్లు వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు వెళ్ళి చికిత్స చేయించుకుంటున్నట్లు కావున ఫిర్యాదిని కొట్టి

చంపుతాను అని బెదిరించిన లక్ష్మణరావుపై విచారించి తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై మాచవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి బి.నాగమణి గారు క్రైం.నెంబర్ **168/2023** సెక్షన్ 324, 506 IPC గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

సదరు సంఘటనపై దర్యాప్తు అనంతరం ది.**17.02.2023** వ తెదిన అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితుడైన విజయవాడ మాచవరం వుడ్ పేట శిఖామణి సెంటర్ ఏరియాకు చెందిన కొండపల్లి లక్ష్మణ రావు (36 సం.) పై నేరం ఋజువైనందున ది.**07.08.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితునికి ఆరు నెలల సాదారణ జైలు శిక్ష మరియు రూ.1,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అస్సిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఎన్.ఉమావతి గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, మాచవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి బి.నాగమణి గారు మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 8 మంది సాక్షులను విచారించడం జరిగింది.

-- XX --